నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

రెండు రోజుల్లో బియ్యం పంపిణీ పూర్తి చేయాలి

● తహసీల్దార్ విశ్వంబర్

నవతెలంగాణ-జైపూర్



భీమారం మండల కేంద్రంలోగల నిత్యావసర వస్తువుల దుకాణాలను సంధర్శించిన స్థానిక తహసీల్దార్ విశ్వంబర్ బియ్యం పంపిణీ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని పాడేటి శ్రీనివాస్ రేషన్ షాపును సంధర్శించిన ఆయన రేషన్ కోటా ఆలస్యంగా వచ్చినందున నిర్లక్ష్యం చేయకుండా బియ్యం పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లబ్దిదారులందరికి బియ్యం పంపిణీ పూర్తి చేయాలన్న సంకల్పంతో రేషన్ షాపులను సంధర్శించడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని 12 రేషన్ షాపులకు సంబంధించి 4,685 రేషన్ కార్డు ఉన్నవారికి బియ్యం పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు.

రేపల్లెవాడలో చెస్ పోటీలు

నవతెలంగాణ-తాండూర్



మండలంలోని రేపల్లెవాడ హనుమాన్ దేవాలయంలో ఆదివారం ఓపెన్ టు ఆల్ చదరంగం పోటిలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ మండల ఫోటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అంతర్జాతీయ క్రీడా కారుడైన ఆకాష్ కుమార్‌ను సన్మానించి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కుమార్ బ్రదర్స్ అకాడమీ చైర్మన్ ఐ.సమ్మయ్య, రేపల్లె వాడ అధ్యక్షుడు ఆకుల తిరుపతి, ఆకుల రామకృష్ణ, విజయ్ బ్లడ్ బ్యాంక్ ఉప అధ్యక్షుడు మామిడి విగ్నేష్, చెస్ కోచ్ మహేష్, సుధాకర్, హీరలాల్ పాల్గొన్నారు. ఇందులో ప్రథమ బహుమతి గెలుపొందిన భువన్ రిషి, ద్వితీయ బహుమతి ఆకుల అజయ్, తృతీయ బహుమతి మహేష్‌లకు ముఖ్య అతిథిగా హాజరైన విశ్వనాథ్ మేమెంటోలను అందజేశారు.

మున్నూరు కాపులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

● జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్



నవతెలంగాణ-కాసిపేట

మున్నూరు కాపు కులస్తులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య పటేల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని, మున్నూరు కాపులంతా ఐక్యతగా ఉండి హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపు పేదస్తులకు మన వంతు సహకారం అందించి అభివృద్ధి చెందే విధంగా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు నారాయణ పటేల్, కాసిపేట మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య పటేల్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి తెంద్ర శ్యాం పటేల్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము సతీష్ పటేల్, గౌరవ అధ్యక్షులు మడిపల్లి తిరుపతి పటేల్, ఉపాధ్యక్షులు ఉస్కమల్ల గోపాల్ పటేల్, మచ్చ అశోక్ పటేల్ పాల్గొన్నారు.

ఆదివాసీ పిల్లలకు గాలిపటాలు అందజేత



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని గోండుగూడా, పైడిపల్లి గ్రామాలలో ఉన్న ఆదివాసుల చిన్నారులకు సామాజికవేత్త, కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి ప్రభాకర్ గాలిపటాలను పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ కావడంతో ఆదివారం ఆయన ఆ గ్రామాలలో పర్యటించారు. అనంతరం ఆయా గ్రామాలలో ఉన్న చిన్నారులకు పతంగులు, చరఖాలు, మాంజాలను అందజేశారు. ఆదివాసి చిన్నారులు కూడా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని వాటిని అందజేశానని తెలిపారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే సాంస్కృతి సాంప్రదాయాలను తల్లిదండ్రులు నేర్పించాలన్నారు.

ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట



సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్థానిక 9వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుండారపు పద్మ అడ్వకేట్, సునంద బాయ్స్ హై స్కూల్ హెచ్‌ఎం పద్మ అక్షర దంత వైద్యశాల, న్యాయ నిర్ణేతలుగా హాజయ్యారు. ఈ ముగ్గుల పోటీలో 9వ వార్డుకి చెందిన సుమారు 40 మందికి పైగా మహిళలు, పిల్లలు ముగ్గుల పోటిలో పాల్గొన్నారు. పోటీలో గెలిచిన మహిళలకి న్యాయ నిర్ణేతల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళలకి ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాలకి చెందిన శంకర్ అంధ కళాకారుల బృందం వారి ఆర్కెస్ట్రా పాటలతో మిమిక్రీతో అలరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఆయిల్ల విజయ్, దర్శణాల వంశీ, దర్శణాల నవీన్, దర్శణాల రవితేజ, జనార్ధన్, అరెల్లి ప్రవీణ్, గితేష్, నవీన్, అఖిల్, భాను, అభిలాష్, సిద్ధు, కోటేష్, దినేష్, గణేష్, నవీన్, ప్రవీణ్, పవన్, జంగం దేవేందర్, కమాటం తిరుపతి, సోను, అయిల్ల సతీష్, ఆశిష్, లక్కీ పాల్గొన్నారు.

టేకుమట్లలో క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-జైపూర్

మండలంలోని టేకుమట్ల గ్రామంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీ కృష్ణ ఆదివారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కాంగ్రెస్ పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం కళావతి వెంకటస్వామి స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. జైపూర్, భీమారం మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 34 జట్లు పోటీల్లో తలపడుతుండగా క్రీడాకారులను కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజోద్దీన్, జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డితో పాటు మండల కోఆప్షన్ సభ్యుడు జైనోద్దీన్, విశ్వంబర్‌రెడ్డి, కల్కి రమేష్, చల్ల సత్యనారాయణరెడ్డి, సుంకరి శ్రీనివాస్, తిరుపతి రాజ్, యూత్ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొలువుపై కోటి ఆశలు..!

- మెగా డీఎస్సీ ప్రకటనపై నిరుద్యోగుల్లో ఆనందం
- పోస్టులు పెంపు..ఖాళీల భర్తీపై ప్రభుత్వం సన్నాహాలు
- ఉమ్మడి జిల్లాలో భర్తీ కానున్న ఉపాధ్యాయ పోస్టులు

ప్రభుత్వ కొలువు సాధించాలనే నిరుద్యోగుల ఆకాంక్ష త్వరలోనే నెరవేరనుంది. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం కొలువు భర్తీపై దృష్టిసారించడంతో వారిలో ఆనందం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఇది వరకు విడుదల నోటిఫికేషన్ రద్దు కావడంతో కొత్తగా మరిన్ని పోస్టులు పెంచి జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయుల పదోన్నతులతో ఖాళీ అయ్యే స్థానాలతో పాటు అవసరం ఉన్న చోట్ల నియమించేందుకు భారీగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు ఆలస్యం కావడంతో నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి రాజుకుంది. కొత్తగా ఏర్పడిన సర్కారు అలాంటి పరిస్థితులకు తావివ్వకూడదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే జిల్లాల వారీగా ఖాళీలు, పదోన్నతుల ప్రక్రియతో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలను తీసుకొని మెగా డీఎస్సీకి రంగం సిద్ధం చేస్తున్నట్లు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ప్రభుత్వం నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన కోసం అనేక మంది నిరుద్యోగులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ కొలువులు సాధించేందుకు సంవత్సరాల తరబడి చదువులు సాగిస్తున్న యువత నోటిఫికేషన్ల జారీ కోసం ఎదురుచూస్తోంది. గత ప్రభుత్వ హయాంలో వీటి జారీలో జాప్యం జరగడం.. కొన్నింటికి ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసినా వివిధ కారణాలతో రద్దు కావడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. తాజాగా రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో నిరుద్యోగులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం సైతం కొలువుదీరిన వెంటనే ఉద్యోగాల కల్పనపై దృష్టిసారించింది.ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





విద్యాశాఖపై కీలక సమీక్ష నిర్వహించారు. ప్రతి ఊరిలో బడి ఉండాలని.. మూతపడిన వాటిని తెరిపించాలని సూచించడంతో పాటు ఉపాధ్యాయుల పదోన్నతులు, నూతన నియామకాలపైన దృష్టిసారించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా మెగా డీఎస్సీ జారీ చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇది వరకు ప్రభుత్వం జారీ చేసిన టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను రద్దు చేయడంతో పాటు దాని స్థానంలో ఖాళీలన్నింటినీ భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

పోస్టుల పెంపుతో హర్షం..!

గత ప్రభుత్వం జిల్లాల వారీగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులను స్వీకరించింది. కానీ మధ్యలో ఎన్నికలు రావడం.. అంతలోనే ప్రభుత్వం మారిపోవడంతో రాత పరీక్ష నిర్వహించలేదు. ఇప్పటికే పీజీహెచ్‌ఎంల పదోన్నతుల ప్రక్రియ ముగియడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 160మందికి స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి లభించింది. వీటి ద్వారా ఖాళీ అయిన పోస్టులను 70శాతం ఎస్జీటీలకు రిజర్వ్ చేయగా.. మిగిలిన 30శాతం పోస్టులను రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తారు. నిలిచిపోయిన ఎస్జీటీల పదోన్నతుల ప్రక్రియ పూర్తయితే ఉమ్మడి జిల్లాలో మరో 500వరకు పోస్టులు ఖాళీ కానున్నాయి. వీటిని సైతం మెగా డీఎస్సీలో భర్తీ చేయనున్నట్లు తెలిసింది. ఇది వరకు ప్రభుత్వం జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో కొన్ని సబ్జెక్టుల్లో అతి తక్కువ పోస్టులు ఉండటం.. అర్హులైన అభ్యర్థులు అధికంగా ఉండటంతో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. మరోపక్క తాజాగా ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ కంటే ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహించనుంది. దీని తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తుందని విద్యాశాఖవర్గాలు చెబుతున్నాయి. ఇది వరకే టెట్‌లో అర్హత సాధించిన వారితో పాటు కొత్తగా టెట్ కోసం ఎదురుచూస్తున్న డీఎడ్, బీఎడ్ అభ్యర్థులకు ప్రభుత్వ నిర్ణయం మేలు జరగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఉమ్మడి జిల్లాలో ఇది వరకు వివిధ విభాగాల వారీగా ప్రకటించిన పోస్టుల వివరాలు ఇవి

జిల్లా	ఎస్ఏ	ఎస్జీటీ	ఎల్పీ	పీఈటీ	మొత్తం
ఆదిలాబాద్	54	206	13	02	275
ఆసిఫాబాద్	49	214	24	02	289
మంచిర్యాల	36	58	16	03	113
నిర్మల్	16	91	04	04	115

ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తాం

● ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

నవతెలంగాణ-నస్పూర్

ఎన్నికల హామీల్లో భాగంగా మున్సిపాలిటీ ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని 14వ వార్డు రాజీవ్ నగర్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి తాగునీటి పథకం ప్రారంభించి, ప్రజలు నీటిపై ఎలాంటి అపోహలు పడవద్దని ఆ నీటిని ఎమ్మెల్యే తాగి చూపించారు. అనంతరం తాగునీటి పథకం పనులను వేగవంతంగా పూర్తి చేసిన మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మధుసూదన్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఈఈ గంగాధర్‌లను ఎమ్మెల్యే పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతిరోజు తాగునీటి పథకం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయం గంట, సాయంత్రం గంట పాటు తాగునీరు సరఫరా అవుతుందన్నారు. తాగునీరు వృధా చేయకుండా అవసరమైన మేరకు వాడుకుని నల్లా కట్టేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మాదిరిగా అసత్య హామీలు, బూటకపు మాటలు చెప్పమని ఆయన అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నిక్షిప్తమయ్యాయని అధికారులు దరఖాస్తు దారుల వద్దకు వచ్చి వివరాలపై ఆరా తీస్తారని అర్హులైన వారిని పథకాలకు ఎంపిక చేస్తారని ఆయన వివరించారు. నల్లాలు లేనివారికి తొందరలోనే అమరుస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఇంకా త్వరలో టాంకర్లతో నీటిని సరఫరా చేశామని,



ప్రస్తుతం అలాంటి దుస్థితి లేకుండా చేయాలని ఉద్దేశంతో 73 కోట్లతో ఓఎల్ఎక్స్ ట్యాంకులను, 30 కిలోమీటర్ల మేర పైప్ లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నస్పూర్‌లోని డంప్ యార్డ్‌తో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేని స్థలంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై కొరడా ఝులిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను నెరవేరుస్తుందని, ప్రభుత్వ పథకాలను లబ్ధిపొందడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, అధ్యక్షురాలు బొద్దున సంధ్యారాణి పాల్గొన్నారు.

ఘనంగా బాపు ఆర్ట్స్ ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-తాండూర్

మండలం కేంద్రంలోని విద్యా భారతి విద్యాసంస్థల గ్రౌండ్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆదివారం మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ముగిసాయి. అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, బాపు ఆర్ట్స్ బాపు అప్లికేషన్స్, శ్రీనివాసం ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సౌజన్యంతో నిర్వహించిన ఈ పోటీల్లో మహిళలు పాల్గొన్నారు. రంగు రంగుల రంగవల్లులతో విద్యా భారతి క్రీడా మైదానం కలకలలాడింది. రెండు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో చుక్కల ముగ్గులు, డిజైన్ ముగ్గుల పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు. చుక్కల ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి బి.సరిత, (మందమర్రి), ద్వితీయ బహుమతి వై.జయ (కిష్టంపేట), తృతీయ బహుమతి ఎస్.లీలావతి(తాండూర్) కైవసం చేసుకున్నారు. డిజైనర్ విభాగంలో ప్రథమ బహుమతి కామణి ప్రజ్ఞ (విద్యా భారతి విద్యార్థిని), ద్వితీయ బహుమతి ధర్మరాజుల శిరీష (తంగళ్ళపల్లి), తృతీయ బహుమతి ఫిరిసింగుల లత (తంగళ్ళపల్లి) చేజిక్కించుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీనివాసం ఇన్ఫ్రా ప్రాజెక్టు ఎండీ శైదల శ్రీనివాస్, ప్రత్యేక అతిథులుగా న్యాయ నిర్ణేతలుగా బి.శాంకరి ఎస్.లక్ష్మి, కే.భాగ్యలక్ష్మి, విద్యా భారతి ప్రిన్సిపాల్ సరోజినీ, రజిత, వనిత పాల్గొన్నారు.

ఆదివాసీ, గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తాం : వెడ్మ బొజ్జు

నవతెలంగాణ-జన్నారం

ఆదివాసీ, గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని పలు ఆదివాసీ, గిరిజన గ్రామాలకు చెందిన పటేళ్లు, పెద్దలు ఆదివారం ఉట్నూరులో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలకు ప్రాధాన్యత



ఇస్తామన్నారు. మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఉన్న, ఇందూరు పోచమ్మ ఆలయానికి వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేదని, అలాగే ఆలయ అభివృద్ధికి సహకరించాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు రాయి సింగం కాశీ ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతుల కోసం ఆలయ అభివృద్ధి కోసం సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పుసం సోనేరావు, హడాయి హనుమంతరావు, మడావి జంగు పటేల్, తుమ్రం బొజ్జు పటేల్, మర్సకోల వసంతరావు, మాణిక్ రావు, జైతు, లక్ష్మణ్, మారు పాల్గొన్నారు.

గని ప్రమాదంలో కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 గనిలో శనివారం రాత్రి షిఫ్ట్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో జరుపుల నగేష్ అనే జనరల్ మజ్దూర్ (యాక్టింగ్ కోల్ కట్టర్) కార్మికునికి గాయాలయ్యాయి. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. గనిలోని 4వ సీమ్, 21.5లెవల్‌లో రాత్రి షిఫ్టులో బ్లాస్టింగ్ చేసి చటాయి చేస్తుండగా ఒక్కసారిగా బండ కూలి తనపై పడడంతో నడుము కింది భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రికి అధికారులు తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు. ప్రమాదం చోటు చేసుకున్న స్థలంలోనే రెండు రోజుల క్రితం ప్రమాదం చోటుచేసుకుందని, ఆ పని స్థలంలోసైడ్ రూఫ్ ప్రమాదకరంగా ఉందని అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం వల్లే చోటుచేసుకుందని కార్మికులు ఆరోపించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

● ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



నవతెలంగాణ-హాజీపూర్

పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని గుడిపేట్‌లో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దివంగత రాసమళ్ళ అశోక్ గౌడ్ స్మారక క్రికెట్ పోటీలు ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హాజరయి మాట్లాడారు. అధికారంలో లేకున్నా పదేళ్ల కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నానని తెలిపారు. అశోక్ గౌడ్ కరుడు కట్టిన కాంగ్రెస్ కార్యకర్త అని కొనియాడారు. ఆయన అకాల మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆయన స్మృతులను తలచుకుని భావోద్వేగానికి లోనయ్యారు. అశోక్ గౌడ్ లాంటి కార్యకర్తల వల్లనే ఈ రోజు కాంగ్రెస్ అధికారంలో వచ్చిందన్నారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఫైనల్ మ్యాచ్‌లో కర్ణమామిడి, వేంపల్లి జట్లు తలపడగా కర్ణమామిడి జట్టు 25 పరుగుల తేడా తో గెలుపొందింది. విజేతలకు అశోక్ గౌడ్ సోదరుడు పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ రూ.20 వేలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. రన్నర్ గా నిలిచిన వేంపల్లి జట్టుకు రూ.10 వేలు ఒడ్డె శ్రనివాస్ స్పాన్సర్ చేశారు. ఆర్గనైజర్‌గా వ్యవహరించిన డీజే శేఖర్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు, వీక్షకులకు ఎమ్మెల్యే భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుస్కూరి శ్రీనివాస్ రావు, ఎంపీటీసీ ఒడ్డె బాలరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రవి, బొడ్డు శంకర్, ముడి మడుగుల శ్రీనివాస్, రాసమల్ల రవి గౌడ్, అంకం కృష్ణ మూర్తి, అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-లక్షెట్టిపేట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన జట్లకు ఆదివారం నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపెల్లి విజిత్‌రావు బహుమతులు అందజేశారు. రూ.20,000 నగదు బహుమతిని అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, యూత్ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని బోయపల్లిలో మాసాడి విష్ణువర్ధన్ స్మారక క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభమయ్యయి. టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ, బుగ్గదేవస్థానం చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి, ఉపసర్పంచ్ రౌతు వెంకటేశం, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, నాయకులు మాసాడి నారాయణ, శశివర్ధన్, కీర్తివర్ధన్, రవి పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం నిర్వహించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరూ సంక్షేమంగా సురక్షితంగా, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయిని కోటేశ్వరరావు, సభ్యులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, నాయకులు ఆకుల రాజన్న, కాంగ్రెస్ యువనాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బింగి శివకిరణ్, పల్లె దినేష్, కృష్ణకాంత్, ఎర్రవెల్లి రాజేష్, బాలకృష్ణ, రాజేందర్, పందిన రమేష్, రామ్ సాయి, బోనగిరి రవి పాల్గొన్నారు.

శబరిమలై బయలుదేరిన భక్తులు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు ఆదివారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి శబరిమలై బయలుదేరారు. దాదాపు మండలంలోని 25 మంది అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి కట్టుకొని భక్తి శ్రద్ధలతో శబరిమలై వెళ్లి తమ మొక్కులను తీర్చుకోనున్నట్లు భక్తులు తెలిపారు. ఇరుముడి కట్టుకొని బయలుదేరిన అయ్యప్ప స్వామి భక్తుల కొరకు ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | జనవరి 15, 2024 | www.navatelangana.com

మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తాంసి

తాంసి మండలం మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. మండలాధ్యక్షులుగా కమ్మరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ముచ్చ రఘు, ప్రధాన కార్యదర్శిగా కారం దేవిదాస్, కోశాధికారిగా సూరం భూమన్న, ప్రచార కార్యదర్శిగా మధు జనరల్ సెక్రటరీలుగా అశోక్ మల్లయ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా



ఎన్నికైన కార్యవర్గాన్ని మండల మాల కుల సంఘ బాంధవులు పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాపై ఉన్న నమ్మకంతో మండల కార్యవర్గంలో చోటు కల్పించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ మాల సంక్షేమ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ పార్టీలో పలువురు ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో భాగంగానే బేల మండలం పిట్‌గావ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ సీతారాం జాదవ్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని ప్రజాసేవా భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికలు ఏవైనా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు రాథోడ్ ప్రేమ్‌దాస్, సోమ్‌లాల్, విలాస్, గోపిచంద్, రాకేష్ పాల్గొన్నారు.



బయల్దేరిన నాగోబా జాతర ప్రచార రథం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఆదివాసుల నాగోబా జాతరకు మెస్రం వంశీయులు శ్రీకారం చుట్టారు. అమావాస్య తరువాత నెలవంక కనిపించగానే వివిధ గ్రామాల నుంచి మెస్రం వంశీయులు కేస్లాపూర్‌లోని మురాడి వద్ద గుమిగూడారు. ఆదివారం మూరాడి వద్ద ఏకమైన మెస్రం వంశీయులు ప్రచార రథం వెళ్లె గ్రామాలపై చర్చించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పూజలు చేశారు. అనంతరం ప్రచార రథాన్ని గ్రామ పటేల్ వెంకట్ రావ్, చిన్ను పటేల్‌తో పాటు మెస్రం వంశీయులు గ్రామ పొలిమేర వద్ద వారి సంస్కృతి సాంప్రదాయం ప్రకారం తమలపాకును వేసి నమస్కరించారు. ప్రధాన్ దాదేరావ్, ఇస్రులను ఎడ్ల బండిలో కూర్చోబెట్టి ప్రచారథాన్ని సాగపంపారు. సిరికొండ మండలంలోని కుమ్మరి దుద్దిల్ల స్వామికు పూజకోసం ఉపయోగించే కొత్త కుండల కోసం బయాన ఇచ్చి రాజంపేటలో బస చేస్తారు. ఈ నెల 15న అక్కడి నుంచి గుడిహత్నూర్‌లోని సోయం గూడ, 16 న ఇంద్రవెల్లి మండలం గిన్నెర, 17న ఉట్నూర్ మండలం సాలేసాడ, 18న ఇంద్రవెల్లి మండలం పొల్లుగూడ, 19న వడగావ్‌లో బసా చేసి 20న తిరిగి కేస్లాపూర్‌కు చేరుకుంటారు. వారం రోజుల పాటు వివిధ గ్రామాల్లో బస చేస్తూ వచ్చే నెల 9న అమావాస్య రోజున నాగోబా మహాపూజ జరుగుతుందని ప్రచారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. 21న కేస్లాపూర్ నుంచి గంగా జలం కోసం పాదయాత్ర కొనసాగుతుంది.

ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు కలుగునో..?

- రోడ్డుపై రోడ్డు వేస్తున్న వైనం.. కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
- జాతర వస్తేనే హడావుడి పనులు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతరకు వెళ్లె రహదారి కంకర తేలి గుంతల మయంగా మారింది. ప్రతి ఏటా జాతర రాగానే ఉన్నతాధికారులు సమీక్ష సమావేశాలు జరుపడం వివిధ అభివృద్ధి పనులను గుర్తిస్తారు. హడావిడిగా నాణ్యత లేని కారణంగా శాశ్వతంగా నిలవాల్సిన పనులు నాణ్యత లేకుండా చేపడుతున్నారు. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు 2కిమీ దూరంలో నాగోబా ఆలయం ఉంది. ఈ గ్రామంలోని నాగోబా ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. 2014 లో జిల్లా ఎంపీగా ఉన్న గోడం నగేష్ రూ. 1 కోటి 80 లక్షలతో డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం అయింది. గత సంవత్సరం ఈ రోడ్డులో కంకర తెలి గుంతల మాయంగా మరింది. దీంతో అధికారులు కేవలం ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టారు. ప్రతి ఏటా జాతర వచ్చిందంటే చాలు ఐటీడీఏ అధికారులు హడావిడిగా నాణ్యత లేని పనులు చేస్తూండంతో ఎక్కువ కాలం ఆడగం లేదు. ప్రతి సంవత్సరం కేవలం మరమ్మత్తులు చేసి వదిలేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

ఇటీవల కేస్లాపూర్ జాతర ఏర్పాట్లు వివిధ పనులపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ పీఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. కేస్లాపూర్‌కు రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖకు ఆదేశించారు. కానీ సంభందిత శాఖ అధికారులు ఇంతవరకు పనులకు శ్రీకారం చుట్టలేదు. కలెక్టర్ ఆదేశాల్చిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి. జాతరకు మూడు రోజుల సమయం మాత్రమే ఉండడంతో రహదారి పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పనులను త్వరగా చేపట్టాలి

రాష్ట్రంలోనే సమ్మక్క సారలమ్మ తరువాత రెండవ అతి పెద్ద ఆదివాసుల జాతర నాగోబా జాతర. ఈ జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘాడ్ తదితర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ప్రతి ఏటా నాగోబా దర్శనం కోసం వస్తుంటారు. ముత్నూర్ నుంచి కేస్లాపూర్ వరకు డబుల్ బీటీ రోడ్డు నిర్మించాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేసినందున అత్యధిక సంఖ్యలో మహిళలు వచ్చే అవకాశం ఉంది. బస్సులను పెంచడంతో పాటు రోడ్డును బాగుచేయాలి.



మెస్రం నాగ్‌నాథ్, కేస్లాపూర్ మాజీ సర్పంచ్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని అభినందించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని సరస్వతినగర్‌లోని శ్రీ పంచముఖ హనుమాన్, రామ అంజనేయ ఆలయంలో రజక సంఘం అధ్యక్షులు శ్యామ్, కార్యదర్శి కృష్ణ నేతృత్వంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి చెందిన కొందూరు గంగాధర్ ఇటీవల తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిర్మల్ మున్సిపల్ కమిషనర్ సీవీఎస్ రాజు, వార్డు కౌన్సిలర్ భారత్‌తో పాటు కులస్తులు ఆయన్ని శాలువాతో సత్కరించి అభినందించారు.

అరవింద్ సేవలు బేష్

నవతెలంగాణ-నార్నూర్

డాక్టర్ వృత్తిలో అరవింద్ దంపతులు అందించిన సేవలు భేష్ అని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా అరవింద్ దంపతులకు శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యనుస్ అక్బానీ, మేడ్పల్ జడ్పీ అజయ్, మాజీ జెడ్పీటీసీ జ్ఞానోభా పుష్కర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డాక్టర్ తిప్పస్వామి, గణేష్ రాథోడ్, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, ఎంపీటీసీ పరమేశ్వర్, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ అడే, అమిత్, సికిందర్ రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ దాదే అలీ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బంజారా సభ్యులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బంజారా సంఘం నాయకులు ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే పాయల శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా అధ్యక్షుడు చవాన్ నరేష్, నాయకులు రాథోడ్ సంజీవ్ నాయక్, రాథోడ్ మదన్, రాథోడ్ విజయ కుమార్, చౌహాన్ సంతోష్ పాల్గొన్నారు.

పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అందించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ అన్ని కార్పొరేట్, ప్రయివేట్ వైద్య శాలల్లో నగదు రహిత వైద్యాన్ని అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు ఎస్.శశికాంత్, కార్యదర్శి జగన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. పాత పెన్షన్ విధానం అమలు పరచాలని, పెన్షనర్లందరిని ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని, ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్లలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. కనీస పెన్షన్ రూ.9వేలు ఉండాలని డిమాండ్ చేశారు.

అట్టహాసంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిర్పెల్లి రామాలయం ఆవరణలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఔత్సాహికులైన మహిళలు, యువతులు తరలివచ్చి రంగురంగుల రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పే విధంగా, నూతన సంవత్సరంలో తొలి పండుగైన సంక్రాంతి ప్రాశస్త్యాన్ని తెలియజేసేవిధంగా రంగవల్లులతో రాములోరి ఆవరణను శోభాయమానంగా తీర్చిదిద్దారు. అందమైన రంగులతో అద్భుతంగా, ఆలోచింపజేసే విధంగా సందేశాత్మక చిత్రాల రూపంలో ముగ్గులతో ప్రాణం పోసి ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. కేఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి తన సతీమణి సాయిమౌనారెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. అనంతరం విజేతలుగా నిలిచిన



మహిళలు, యువతులకు మొదటి ఐదు బహుమతులుగా పట్టు చీరలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులను ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు ప్రియాంక మహజన్, ప్రధాన కార్యదర్శి పడిగెల సుశ్మిత, కోశాధికారి గాదేవార్ అశ్విని, బ్రాహ్మణ సమాజ్ గాయత్రి మహిళా మండలి అధ్యక్షురాలు స్వరూపారాణి దేశ్‌పాండే ఉన్నారు.

జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బోథ్

జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, సమన్వయకర్త చెంచు రామకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని పట్నాపూర్, మేడిగూడ, ఇన్‌కర్‌పల్లి, చింతగూడ, బాబేర, కొత్తపల్లి, నక్కలవాడ, గ్రామాల ప్రజలతో జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే అయా గ్రామాల ఆదివాసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజాన్ని జాగృతం చేస్తూ ఆదివాసుల సమస్యల పరిష్కారం కొరకు మార్చిలో జోడేఘాట్‌లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఆదివాసీ తెగలు రిజర్వేషన్ వలసవాదుల తొలగించడం జీవో నెంబర్ 3 అలాగే 1/70 పీసా చట్టాలను అమలు చేయాలని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అలాగే జన చైతన్య యాత్రను ఆదివాసీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో పట్నాపూర్ సర్పంచ్ పంద్రం సుగుణ, నాయకులు సార్మేడి ఆడే భీంరావ్, న్యాయవాది పంద్రం శంకర్, మడవి లాల్ దేవ్, పటేల్ నిలకాంత్ రావ్, గోపాల్, కనక అమృత్ రావ్, మడవి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జైన్ సమాజ్ శోభయాత్ర

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అఖిల భారత జైన్ సమాజం ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని జవద్ పట్టణంలో జరుగుతున్న భగవతి దీక్ష మహా యజ్ఞంలో పాల్గొనేందుకు బయలుదేరిన ట్రింకల్ కాందార్ ఆదిలాబాద్‌లోని జైన్ సమాజ్ వారు భారీ శోభయాత్రను పట్టణంలో నిర్వహించారు. ఈ శోభయాత్రలో ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొని ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జైన్ సమాజం ధర్మం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, సనాతన భారతంలో జైనులకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అందులోనూ మహిళ జైన సన్యాసి దీక్ష తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. కేవలం మండల దీక్ష, 41 రోజుల దీక్ష తీసుకుంటేనే ఎన్నో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుందని అలాంటిది ఆ మహనీయురాలు తన జీవితాన్ని సన్యాసినిగా కొనసాగించడానికి నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ శోభయాత్రలో జైన్ సమాజ్ వారు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

- కాలిబుడిదైన రూ.70 వేల నగదు



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నాగల్‌కొండ గ్రామంలోని లంబాడి తండాకు చెందిన జాదవ్ హేమంత్ అనే రైతు ఇంట్లో శనివారం అగ్ని ప్రమాదం జరిగి ఇంటితో పాటు అందులో ఉన్న రూ. 70 వేలు కాలి బూడిదయ్యాయి. బాధితుడు హేమంత్ ఇంట్లో రోజు మాదిరిగానే శనివారం సాయంత్రం ఇంట్లో దీపం ముట్టించాడు. కచ్చా ఇల్లు కావడంతో ఎలుకలు దీపాని కదలించడంతో బట్టలు, బీరువా, ఫ్రిజ్, నిత్యావసర సరుకులు అగ్నికి ఆహుతి అయ్యాయి. రెండు రోజుల క్రితం బాధితుడు పత్తి అమ్మి తీసుకువచ్చిన రూ. 70 వేలు బీరువాలో పెట్టాడు. అవి కూడా కాలిపోవడంతో బాదితుడు లాబోదిబోమంటున్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు, గ్రామపెద్దలు కోరుతున్నారు. ఆదివారం డీటీ అమృత్‌లాల్, ఆర్ఐ కవిత పంచనామా నిర్వహించారు. తరుపరి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

బాధితునికి పరామర్శ

ఇల్లు కాలిపోయిన బాధితునికి బంజారా నాయకులు జాదవ్ ప్రకాష్ పరామర్శించారు. గ్రామ సేవాసంత్ సమితి యూత్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా అడ్వకేట్ బానోత్ జగన్ నాయక్ 25 కిలోల బియ్యం, నిత్యావసర సరకులను అందించారు. ఏజెన్సీలోని ప్రతి మండలంలో అగ్నిమాపక కేంద్రాలుంటే ఇంత పెద్ద నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రతి మండలంలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ బాదావత్ కళావతి ఉత్తం నాయక్, గ్రామపెద్దలు రాథోడ్ యశ్వంత్ రావ్, బంజారా యువసేన మండల అధ్యక్షుడు దత్త జాదవ్, మరప్పగూడ సర్పంచ్ యాదవ్ రావ్, నాయకులు కుమ్ర రాహుల్, రాథోడ్ జితేందర్ ఉన్నారు.

సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ బీజేపీ ధ్యేయం

నవతెలంగాణ-భైంసా

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ బీజేపీ ధ్యేయమని రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఏనుగుల సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం భైంసా వచ్చిన సందర్భంగా నూతనంగా ఎంపికైన ఎంపీపీ అబ్దుల్ రజాక్‌ను సన్మానించి, మాట్లాడారు. బీజేపీ అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి తర్వాత స్థానిక సంస్థల్లో మైనార్టీకి చెందిన వ్యక్తికి ఎంపీపీ పీఠం కట్టబెట్టిన ఘనత బీజేపీదేనన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను ఆయన అభినందించి సన్మానించారు. అదేవిధంగా వైస్ ఎంపీపీగా ఎన్నికైన నర్సారెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, నరేష్, అశోక్, వంశి చందర్‌రెడ్డి ఉన్నారు.

యువకుడి అదృశ్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని మణిపూర్ కాలనీకి చెందిన హరీష్ అనే యువకుడు అదృశ్యం అయినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మణిపూర్ కాలనీకి చెందిన హరీష్, నిఖిల్‌లు ఈనెల 9న దేవుని దర్శనం కోసం ఉజ్జయిని వెళ్లారు. దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తుండగా మూత్కేడ్ వద్ద రైల్వే స్టేషన్‌లో అదృష్టమైనట్టు ఆయన పేర్కొన్నారు. యువకుని తల్లి జయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

పల్లెలో పండుగ సందడి

నవతెలంగాణ-ఉట్నూర్


పల్లెల్లకు సంక్రాంతి పండుగ కళ వచ్చేసింది. ఊరువాడ సందడిగా మారింది. పట్టణాల్లోని ప్రజలు పల్లె బాట పట్టారు. సూర్యుడిని ప్రత్యేకంగా పూజించే పండుగ సంక్రాంతి. రైతుకు కొత్త పంటలు ఇంటికి చేరి దాన్య లక్ష్మి సంక్రాతి లక్ష్మిగా దర్శనం ఇస్తుంది. అడ పిల్లలు రంగు రంగుల ముగ్గులు వేస్తారు. మగ పిల్లలు పతంగులు ఎగురావేస్తారు.

ఎంపీ పోటీకి అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-ఉట్నూర్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున ఆదిలాబాద్ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆత్రం రోషన్ కోరారు. ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును కలిసి బయోడెటాను అందించారు. ఈ పార్లమెంట్‌లో తనకు బలపరిచే విధంగా ఆదిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆదిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని రోషన్ తెలిపారు.

సంబురంగా సంక్రాంతి పండుగ వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు మొదలయ్యాయి. సంక్రాంతి అంటే చిన్న పిల్లలకి చాలా ఇష్టం. చిన్నపిల్లలు సంక్రాంతి వస్తుంది అంటే నెల ముందు నుంచే పతంగుల కోసం దుకాణాల వైపు పరిగెడతారు. చిన్నపిల్లలకి పెద్దవాళ్లకి సంక్రాంతి అంటే భోగి మంటలు, కొత్త డ్రెస్సులు, కుటుంబం మొత్తం కలిసి భోజనాలు చేయడం గుర్తుకొస్తాయి. అయితే ఇప్పుడు సంక్రాంతి అంటే పతంగుల పోటీలు, పతంగుల పండుగలాగా మారింది. ఇందులో భాగంగా పట్టణంలోని గాలిపటాల షాపుల వద్ద ఆదివారం పిల్లల సందడి కనిపించింది. అనంతరం తమ ఇండ్లపైన పాటల బాక్సులు పెట్టుకొని కండ్లుకు అద్దాలు పెట్టుకొని ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేశారు. ఇందులో పిల్లలు, పెద్దలు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.

పిండివంటలతో బిజీబిజీగా ఇంట్లో మహిళలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా మహిళలు ఇండ్లలో పిండి వంటలు చేస్తూ బిజీగా గడుపుతున్నారు. సంక్రాంతి పండుగకు చకినాలు, గారెలు, కార పూసలు, బూరెలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో ఇండ్లలో మహిళలు పిండి వంటలు చేస్తూ గడుపుతున్నారు. సంక్రాంతి సెలవులు ఉండటంతో ఇతర పట్టణాల్లో నివాసం ఉంటున్న వారు సొంత గ్రామాలకు చేరుకున్నారు. పిండి వంటలు తయారు చేసే పిండి కోసం గిర్నీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ఇందులో భాగంగా పట్టణంలో ఆదివారం ఏ ఇల్లు చూసినా మహిళలు పిండి వంటలు చేస్తూ కనిపించారు. గ్రామాల్లో సైతం సందడి వాతావరణం నెలకొన్నది.

ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్, మావల మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా సంక్రాంతి భోగి పండుగ నిర్వహించారు. ఉదయం వాకిళ్లలో ముగ్గులు వేసి రంగురంగులతో అలంకరించారు. మహిళలు గారెలు, సకినాలు తీపి వంటలు చేశారు. చిన్న పిల్లలు పతంగులతో ఉదయం నుంచి సాయంత్రం దాకా సరదాగా గడిపారు. గత వారం రోజుల నుంచి సంక్రాంతి పండగ వచ్చిందంటే పట్టణం నుంచి పల్లెటూరుకి వచ్చి కుటుంబ సమేతంగా వస్తారు. అందరూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఈ విధంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.



నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఉట్నూర్

అంబేద్కర్ ఆశయల సాధన, ఆయన భావజాలాన్ని ప్రాప్తికు ఉత్సాహవంతులైన నాయకులను ఆదివారం పట్టణంలోని నవోదయ నగర్‌లో నూతనంగా మండల కమిటీలను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా బిరుదుల లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిబోటే ముకుంద రావు ఉపాధ్యక్షులుగా గైక్వాడ్ భారత్ , హరీష్, ప్రధాన కార్యదర్శులుగా దుట రాజేశ్వర్, అరకిల్ల పరమేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ వి రాములు, అచ్చ దేవానందం, విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శులు వెంకటేష్, కాటం ప్రభాకర్, సభ్యులుగా రాజ్ కుమార్, రవి, రోషన్, అజయ్, దివాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ లో సీనియర్ దళిత నాయకులు దావుల రమేష్ లింగంపెల్లీ చంద్రయ్య, అరకిల్ల అశోక్, బండి విజయ్, కారం రమేష్, కొత్తపెల్లి మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రటించారు.

19న ఐటీడీఏ సపోట పంట వేలం

నవతెలంగాణ-ఉట్నూర్

ఈనెల 19న ఐటీడీఏ పరిధిలోని ఉద్యాన నర్సరీ (హెచ్ఎస్‌టీసీ)లోని సపోట తోట ఫల సాయాన్ని వేలం వేయనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి చాహత్ బాజ్ పాయ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉట్నూర్ ఉద్యాన నర్సరీలో 128 సపోట చెట్లు ఉన్నాయని, యాజమాన్య పద్ధతులు పాటించి సాగు చేసినట్లు తెలిపారు. సంవత్సరం పాటు రెండు పంటలకు కలిపి వేలం పాట ఉంటుందన్నారు. ఆసక్తి గల వ్యాపారస్తులు, సంస్థలు ఈ నెల 19న సాయంత్రం 4 గంటలకు పీఓ కార్యాలయంలో జరిగే వేలం పాట ఓపెన్ టెండర్‌లో పాల్గొనాలన్నారు. వివరాల కోసం ఐటీడీఏ ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ (పీహెచ్ఓ)ను సంప్రదించాలన్నారు.

గ్రామస్తాయి కబడ్డి పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని మొగడ్‌ధగడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను సర్పంచ్ జిజాబాయి, ఎంపీటీసీ బొమ్మకంటీ మనేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి గెలుపుకు తొలిమెట్టన్న విషయాన్ని క్రీడాకారులు గుర్తించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బదన్ కల్పన, ఎంపీటీసీ మనీష్, బొమ్మకంటీ మహేష్ కబడ్డీ నిర్వహణ కమిటీ సభ్యులు ప్రవీణ్, భాస్కర్, మహేందర్, ఉమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

చిన్నారులకు పతంగుల పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మ దీవెన స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిల్డ్రన్ పార్క్, టీఆర్ నగర్, సందీప్ నగర్, తుమ్మిగుడా, బ్రాహ్మణవాడలో చిన్నారులకు పతంగులు అందించారు. ఈ సందర్భంగా సేవ సంస్థ సభ్యులు మాట్లాడుతూ పండగను చిన్నారులు సంతోషంతో జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ సంస్కృతి, సాంప్రదాయాలను నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు మాడిశెట్టి ప్రశాంత్, సిద్దంశెట్టి కృపాల్, చీల నితేష్, వైరగడే ప్రతాప్, జంగంపల్లి సత్యనారాయణ, గోగికార్ రాజ్ కుమార్, వోరగంటి సంతోష్, రాజశేఖర్, బాశెట్టి అభిలాష్, మల్లేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రాణహిత కల సాకారమయ్యేనా ?

- రీడిజైన్ పేరుతో కాళేశ్వరానికి తరలించడంతో నిరాశ
- ప్రాజెక్టుపై అసెంబ్లీలో ప్రస్తావన.. రైతుల్లో చిగురించిన ఆశలు
- వృధాగా ఉన్న కాల్వలు..నిర్మిస్తే అభివృద్ధికి ఆస్కారం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంత రైతుల జీవనాడిగా పిలిచే ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణంపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇటీవల ఈ ప్రాజెక్టు నిర్మాణంపై అసెంబ్లీలో ప్రస్తావనకు రావడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని తుమ్మిడిహేటీ వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరానికి తరలించిన సంగతి తెలిసింది. స్థానిక రైతులు ఆందోళనలు చేపట్టినప్పటికీ.. ప్రభుత్వం పట్టించుకోకుండా ఇక్కడి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించింది. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రైతులు, వివిధ వర్గాల ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. జిల్లాలోని పంటలను సస్యశ్యామలం చేసేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును తరలించడంతో జిల్లా రైతులకు అన్యాయం జరిగింది. మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై అసెంబ్లీలో ప్రస్తావనకు రావడంతో మళ్లీ అన్నదాతల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.

నవతెలంగాణ- కౌటాల

తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రవహిస్తూ జీవనదుల్లో ఒకటైన ప్రాణహితపై ప్రాజెక్టు నిర్మించి ఇక్కడి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి భావించారు. ఇందులో భాగంగా 2008, డిసెంబర్ 16న ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు కౌటాల మండలంలోని తుమ్మిడిహేటి వద్ద శంకుస్థాపన చేశారు. ప్రాణహిత నదిపై ప్రాజెక్టు నిర్మాణం చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగానికి సాగునీరు అందిస్తానని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అప్పటి అంచనాల ప్రకారం 97 మండలాలు 1742 గ్రామాలకు ఈ ప్రాజెక్టు నీరు అందేలా విస్తరించి ఉంది. తొలివిడతలో రూ.200 కోట్లు, 2011 బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించారు. ప్రాజెక్టు పనులను 28 ప్యాకేజీలుగా విభజించగా ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోయిన ఆయా మండలాల రైతులకు ఎకరానికి రూ. 1.27 లక్షలు చొప్పున ప్రభుత్వం చెల్లించింది. కాలువలు సైతం కౌటాల, చింతలమానెపెల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట్, దహెగాం మండలాల వరకు కాలువల తవ్వకాలు చేపట్టారు. బెజ్జూరు, పెంచికల్‌పేట్ మండలాల మధ్య ఫారెస్టు ఉండడం వల్ల తవ్వకాలు మధ్యలో ఆగిపోయాయి. తెలంగాణ ఉద్యమం ఏర్పడి రాష్ట్రం ఏర్పడడంతో ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రీడిజైన్ పేరుతో ఈ ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడంలేదని, 152 మీటర్ల ఎత్తున్న ప్రాజెక్టును 148 మీటర్ల ఎత్తుకు కుదించి ఇక్కడ నిర్మాణం చేపడుతామని కాళేశ్వరానికి తరలించడంతో ఇక్కడి రైతులకు అన్యాయం జరిగింది.

అసెంబ్లీలో ప్రస్తావనతో ఆనందం..!

రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో మళ్లీ ఈ ప్రాజెక్టుకు మోక్షం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2023 డిసెంబర్ 16న అసెంబ్లీలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రాణహిత నదిపై తుమ్మిడిహేటి వద్ద ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. అసెంబ్లీలో తుమ్మిడిహేటి ప్రాజెక్టు గురించి ఆయన మాట్లాడిన తీరు ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న రైతాంగంలో ఆశలు మొదలయ్యాయి. కొమురం భీం జిల్లాలో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.38,500 కోట్ల అంచనా వ్యయంతో తెలంగాణలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నలగొండ, రంగారెడ్డి, నిజామాబాద్, మెదక్, ఉమ్మడి జిల్లాలో 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. నదిలో నీరు పుష్కలంగా ఉన్నా సాగుకు ఉపయోగపడటం లేదు. ఇప్పటికీ వర్షాధారంపైనే ఆధారపడి పంటలు పంటలు పండిస్తున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పనిచేసినప్పటికీ ఈ ఏడాది అక్టోబర్ మాసంలో వర్షం కురవక పత్తి రైతులు చిత్తై పోయారు. అపార జలవనరులున్నా ప్రాణహిత నది ప్రాముఖ్యత ఇక్కడ ప్రాజెక్టు నిర్మించాల్సిన అవసరం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం దీనిని గుర్తించలేదు. మరోపక్క 2019, ఆగస్టు 26న తెలంగాణలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్న కాంగ్రెస్ నాయకులు జలయజ్ఞం పేరుతో తుమ్మిడిహేటికి వచ్చి 2024లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చి తుమ్మిడిహేటి ప్రాణహిత ప్రాజెక్టు పూర్తిచేస్తామని జలయజ్ఞం సమావేశంలో భరోసా ఇచ్చారు. వారు భావించినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇటీవల అసెంబ్లీలో సైతం ప్రాజెక్టు ప్రస్తావన తీసుకురావడంతో ఈ ప్రాంత రైతాంగానికి ఆశలు చిగురించాయి. ప్రాణహిత నదిపై తుమ్మిడిహేటి వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టుకు అన్ని పార్టీలు మద్దతిస్తున్నా ప్రస్తుత తరుణంలో కొత్త ప్రభుత్వం ప్రాజెక్టుకు అనుకూలంగా మాట్లాడుతుండగా ప్రాజెక్టు నిర్మాణంపై ఆశలు పెంచుకున్నారు. మరోపక్క ఇటీవల ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఎన్నికల కంటే ముందుగా పాదయాత్ర సైతం నిర్వహించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై స్పందించడంతో ఉమ్మడి జిల్లా రైతుల్లో సంతోషం చిగురిస్తుంది.





ఇన్ సర్వీస్ టిచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ఇన్ సర్వీస్ టిచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును కోరారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో పీఆర్టీయూటీఎస్ డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులకు అడ్డంకిగా మారిన టెట్ అర్హత పరీక్షను సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలన్నారు. అర్హత మార్కులను సవరించాలని, సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను డిపార్ట్మెంటల్ టెస్టు మాదిరిగా నిర్వహించాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైంస్కేలు ప్రకటించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ సభ్యులు పత్తిపాక శ్రావణ్ కుమార్, మేడి లక్ష్మీనారాయణ, చన్కపురే పురుషోత్తం, జాడి శ్రీనివాస్, రతన్ గైన్, రాంటెంకి బాబురావు, జాడి దేవాజీ, తంగెడిపల్లి రాకేష్, రాజ్ కమలాకర్ రెడ్డి, ముంజంపల్లి రమేష్, ఇందారపు ప్రకాష్, గుల్లపల్లి రవిశంకర్, జావేద్ అహ్మద్, కొయ్యడ శుభాష్ గౌడ్, గణపురం సంపత్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-చింతలమానేపల్లి

కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహించి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అల్లూరి పోచం కుటుంబానికి పోలీసులు అండగా నిలిచారు. ఆదివారం ఆయన నివాసనికి వేళ్లి సీఐ రాణా ప్రతాప్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు కుటుంబానికి రూ. పదివేల నగదుతో పాటు నిత్యావసర సరకులను అందించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన స్వహహం బాబాసాగర్‌లో అల్లూరి పోచం మరణించాడు. కుటుంబానికి పోలీసులు అండగా ఉంటాయని చెబుతూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సందీప్ కుమార్, సిబ్బంది మధు, రమేష్, సంజీవ్ పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు పాటించాలి

నవతెలంగాణ-రెబ్బెన

సంక్రాంతి పండుగకు సొంత ప్రాంతాలకు వెళ్లేవారు తమ నివాస గృహాలకు తాళం వేసి సమాచారాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్సై చంద్రశేఖర్ ఆదిఆవరం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలు, కాలనీల్లో తాళం వేసిన ఇండ్లను ఉదయం సమయంలో వెతకడం రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడడం జరుగుతుందన్నారు. కుటుంబ సభ్యులు ఊర్లకు వెళ్లిన తరువాత మహిళలు, వృద్ధులు, అపరిచిత వ్యక్తులు సమాచారం పేరుతో వస్తే నమ్మవద్దన్నారు. పోలీసుల సూచనలను పాటించాలన్నారు.

20లోపు మురాడి ఆలయ పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే బొజ్జు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నాగోబా జాతర సందర్భంగా మురాడి ఆలయ పనులు ఈనెల 20లోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అధికారులు, మెస్రం వంశీయులకు సూచించారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఆదివారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయ మురాడి పనులను మెస్రం వంశీయులతో కలసి పరిశీలించారు. ముందుగా మురాడి ఆలయంలో నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెస్రం వంశీయులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల చివరి వారంలో ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపం వద్ద స్మృతి వనంతో పాటు నాగోబా మురాడి ఆలయాన్ని ప్రారంభించే అవకాశాలున్నాయని తెలిపారు. మిగిలిన మురాడి ఆలయ పనులను ఈనెల 20లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, పటేల్ వెంకట్‌రావ్, చిన్నుపటేల్ పాల్గొన్నారు.

బాదిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-బోథ్

మండలంలోని ఆయా గ్రామాల బాదిత కుటుంబాలను మాజీ మంత్రి గోడం నగేష్ పరామర్శించి ధైర్యం చేప్పారు. గండేపల్లి గ్రామానికి చెందిన నిర్మల్ డిప్యూటీ కలెక్టర్ రాథోడ్ మోహన్ సింగ్ కూతురు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడి నుంచి ధన్నూర్(బి)లో డాక్టర్ సదాశివ్ నానమ్మ అనారోగ్యంతో మరణించగా ఆయనకు ధైర్యంచెప్పారు. వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మెన్ కదం ప్రశాంత్, నాయకులు శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మిట్కురే రాజేశ్వర్, మైపాల్, గోడం జుగాదిరావ్, విజయ్, లింగు, సురేష్, శ్రీను, రామారావు, జగన్, అఖిల్ పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో సైన్స్ విద్యాసాధనం కావాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్
- అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు ఆరు మంది ఎంపిక



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేశ నిర్మాణంలో సైన్స్ విద్యాసాధనం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. ఈ నెల 17 నుండి 20 వరకు ఫరీదాబాద్‌లో జరిగే అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్‌తో కలిసి గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫెస్టివల్ ప్రయోగాత్మకంగా అభ్యసనాన్ని ప్రోత్సహిస్తుందని, కీలకమైన అంశాలను ప్రత్యేకించి చెప్పడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వినూత్నమైన శాస్త్ర సాంకేతిక, ఇన్నోవేషన్ ద్వారా దేశ నిర్మాణానికి భారత జాతీయ, అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్ వేధిక కానుందన్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఎప్పటికప్పుడు ఉత్సాహం ఏర్పడేలా నూతన విషయాలను ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. జిల్లా నుండి అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, వీరు మరింత మందికి ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. సైన్స్ ఫెస్టివల్‌కు ఫాతిమా కాన్వెంట్ ఉన్నత పాఠశాల నుండి ఇషికా సింగ్, దహేగాం కస్తూర్బా పాఠశాల విద్యార్థిని ప్రవళిక, కాగజ్‌నగర్ కస్తూర్బా విద్యాలయ విద్యార్థిని మనీషా, రాస్‌పెల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు కౌశిక్, కృష్ణ తేజ, ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థి వర్షిత్ ఎంపికయ్యారని తెలిపారు. వీరితో సహాయ ఉపాధ్యాయులుగా మామిడాల తిరుపతయ్య, లక్ష్మీ ప్రసన్న వెళ్లనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

కస్టమ్స్ అధికారిగా ఉద్యోగం పొందడం అభినందనీయం



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని నజ్రూల్ నగర్ పంచాయతీ విలేజ్ నెంబర్ 2కు చెందిన సౌరభ్ బిశ్వాస్ సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ అధికారిగా ఉద్యోగం సాధించడం అభినందనీయమని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కస్టమ్స్ అధికారిగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకుని తొలిసారిగా ఆదివారం స్వగ్రామానికి చేరుకున్న సౌరభ్ బిశ్వాస్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. విలేజ్ నెంబర్ 2కు చెందిన దంపతులు సంజిత్ బిశ్వాస్ రీతా బిశ్వాస్‌ల కుమారుడు సౌరభ్ బిశ్వాస్ సెప్టెంబర్ 2023లో ఇన్స్‌పెక్టర్ సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ ఉద్యోగానికి ఎంపికై బెంగుళూరులో శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకుని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, తదితరులు ఘన స్వాగతం తెలిపారు. సౌరబ్ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కాగజ్‌నగర్ వీఐపీ కాన్సెప్ట్ స్కూల్‌లో, ఇంటర్మీడియట్ కాగజ్‌నగర్ బాలభారతి జూనియర్ కళాశాలలో, ఇంజనీరింగ్ హైదరాబాదు మల్లారెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. తొలి ప్రయత్నంలోనే కస్టమ్స్ అధికారిగా ఎంపికయ్యారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుంటు ప్రభుత్వ కొలువుల్లో యువత రాణించాలని ఆకాంక్షించారు. అలాంటి వారికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని, యువత కూడా ముందుకు రావాలని కోరారు.

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, వాటి అభివృద్ధి కోసం అటవీ ప్రాంతంలో నివసించే ప్రజలు అటవీ శాఖ అధికారులకు సహకరించి వాటిని రక్షించడమే బాధ్యతగా ఉండాలని సిర్పూర్ రేంజ్ అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ అన్నారు. ఆదివారం మండలంలోని చీలపెల్లి, ఇటుకల్‌పహాడ్, లింబుగూడ, మాకిడి, మాలిని, చింతకుంట, భూపాలపట్నం, కేశవపట్నం, జక్కాపూర్ గ్రామాల్లో అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. రెండు రోజుల క్రితం కాగజ్‌నగర్ రేంజ్‌లో రెండు పులులు మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తమై అడవులు, వన్యప్రాణులను సంరక్షించుకోవాలనే అధికారుల సూచన మేరకు ఆవాస ప్రాంతాల్లో ఉండే వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడిన, హాని కలిగించిన, ఉచ్చు బిగించిన వారిపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పులి దాడిలో పశువులు చనిపోయిన, గాయాలైన వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేస్తే నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. పశువుల యజమానులు, ప్రజలు అడవులను, వన్యప్రాణాలకు ఎలాంటి హాని తలపెట్టకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు షేక్ షాహిద్, నరేష్, ప్రభాకర్, అరవింద్, ప్రవీన, సంతోష్ పాల్గొన్నారు.

మరాఠ్వాడ నామంత్ర దినోత్సవం

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని జశ్వంత్ బుద్ధవిహార్‌లో మరాఠ్‌వాడ విద్యాపీఠ్ నామంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1994 సంవత్సరంలో జనవరి 14న ఔరంగబాద్‌లోని మరాఠ్‌వాడ విద్యా పీఠానికి డా.బీఆర్ అంబేద్కర్ మరాఠ్ విశ్వవిద్యాలయంగా పేరు మార్చడం జరిగిందని బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు మోర్కార్ అశోక్, మండల బౌద్ధ మహాసభ అధ్యక్షుడు జయరాం ఉప్రె అన్నారు. 1977 జూలై 7న బౌద్ధ వాగ్మారే డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యాపీఠానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మాహుతి చేసుకున్నారని గుర్తు చేశారు. దీంతో మహారాష్ట్ర ప్రభుత్వం 1994 జనవరి 14న విద్యాపీఠానికి పేరు ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు శ్యాంరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోషన్, విలాస్, విఠల్, రమేష్, ప్రతాప్, నాగ్‌చంద్ పాల్గొన్నారు.

దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-వాంకిడి

సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను నమోదు చేసుకొని వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచడం జరుగుతుందన్నారు. విలువైన వస్తువులను ఇంటిలో ఉంచకుండా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. దీంతో ప్రజలు పోలీసులకు సహకరిస్తే దొంగలను పట్టుకోవడానికి ఇంటిలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.